# అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆదరించండి

● ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోటపల్లి : ఎదుల్లబంధంలో ప్రచారం చేస్తున్న జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అజ్గర్ మొహియుద్దీన్, సర్పంచ్, ఎంపీటీసీ

చెన్నూర్, నవంబర్ 6: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. చెన్నూర్ పట్టణంలోని 12,18వ వార్డుల్లోని పుప్పాల హన్మాన్ వీధి, శిశుమందిర్ ఏరియా, మేరవాడ, మార్కెట్ ఏరియాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు.వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు దోమకొండ అనిల్, వేల్పుల సుధాకర్, జగన్నాథుల శ్రీను, రేవెల్లి మహేశ్, జోడు శంకర్, కమ్మల శ్రీను, తుమ్మ రమేశ్, మున్సిఫల్ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రుద్రబట్ల సంతోష్, ఖాజా ఖంరొద్దీన్, మానికరౌతు శంకర్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, గర్రెపల్లి వెంకటనర్సయ్య, ఖలీల్, ఆరిఫ్, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వేముల మహేందర్, కొండపర్తి వెంకటరాజం, ఎనగందుల ప్రశాంత్, జడల మల్లేశ్, నెన్నల భీమయ్య, తగరం సంపత్, నాయకపు వినయ్, లాపాక నారాయణ, తగరం అశోక్, భూపాల లక్ష్మీ నారాయణ, చకినారపు రాజేశ్, బందరుకంటి ముత్యాలు, కొప్పుల రవి, నయాబ్, మానిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లి : తిరుమలలో స్వామి వారిని దర్శించుకున్న వెలమపల్లి బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు నస్పూరి జగదీశ్

**బాల్క సుమన్ గెలవాలని పూజలు**

కోటపల్లి, నవంబర్ 6 : చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్ మళ్లీ గెలవాలని కోటపల్లి మండలం వెలమపల్లి గ్రామ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు నస్పూరి జగదీశ్ తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్‌ను గెలిపించాలని వేడుకున్నారు.

**కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం**

చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను గెలిపించాలని కోటపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని ఎదుల్లబంధంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అజ్గర్ మొహియుద్దీన్, సర్పంచ్ కొటారి నిర్మల, ఎంపీటీసీ జేక శేఖర్, రాంపూర్‌లో సర్పంచ్ పిల్లి భారతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, మండల నాయకులు పిల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచడంతో పాటు బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

**అభివృద్ధిని చూసి ఓటు వేయండి : వైస్ ఎంపీపీ బాపురెడ్డి**

చెన్నూర్ రూరల్, నవంబర్ 6: చెన్నూర్ మండలంలో జరిగిన అభివృద్ధిని గమనించి ఓటు వేయాలని చెన్నూర్ వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపు రెడ్డి అన్నారు. మండలంలోని కత్తరశాల, సుబ్బరాంపల్లిలో ఆయన బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో ప్రచారం చేశారు. ముందుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ ఎమ్మెల్యేగా మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీ కత్తెరశాల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా గ్రామస్తులకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని కాని కాంగ్రెస్ పార్టీ నాయకులను కాని నమ్మవద్దని తెలిపారు. కాంగ్రెస్ పాలన అంటేనే రైతులు భయపడుతున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలు, రాష్ట్రం వచ్చాక మెరుగుపడ్డ వ్యవసాయం గురించి రైతులకు వివరించారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టుతున్న పథకాలతో కుల వృత్తులే కాకుండా ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ముడు గంటల కరెంట్ ఇచ్చి గృహ అవసరాలకు అసలు కరెంట్ అనేది ఉండదని వివరించారు. కాంగ్రెస్ పాలనతో రైతులంతా వ్యవసాయం వదులుకొని కూలీ పనులను వెళ్లే రోజులు వస్తాయని, మళ్లీ రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు వ్యవసాయం చేసేందుకు ముందుకు రాక భూములన్నీ బీడు మూములుగా మారాయని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ నాయకులకు వివరించి తిప్పి పంపాలని తెలిపారు. బాల్క సుమన్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని, సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుపాకుల సంతోష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కోటపల్లి: రాంపూర్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ పిల్లి భారతి, మారిశెట్టి విద్యాసాగర్, నాయకులు



చెన్నూర్ రూరల్ : ప్రచారంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి

## చెక్‌పోస్టుల వద్ద భద్రత ఏర్పాట్లు మరింత పటిష్టం చేయాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్



వాహనాలు తనిఖీచేస్తున్న కలెక్టర్

దండేపల్లి, నవంబర్6: శాసనసభ నియోజకవర్గ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నందున ఓటర్లను ప్రభావితం చేసే అంశాలను అరికట్టే విధంగా చెక్‌పోస్టుల వద్ద భద్రత ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట, గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులో ఉన్నందున ఓటర్లను ప్రలోభపెట్టే నగదు, బంగారం, ఇతరత్రా రవాణా కాకుండా ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలని, తనిఖీ సమయంలో వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలను పూర్తిగా నియంత్రించాలన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణకు ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో పరిశీలన, అకౌంటింగ్, ఖర్చుల పరిశీలకుల బృందాలను నియమించినట్లు తెలిపారు. సరైనా ఆధారాలు లేకుండా అధికంగా నగదు, బంగారం ఇతరత్రా ప్రలోభపెట్టే వస్తువులతో పాటు అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లయితే వెంటనే సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. సంబంధిత వ్యక్తులకు వివరాలతో కూడిన రసీదు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖా అధికారులు ఉన్నారు.



గూడెం వద్ద సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

## ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలి



ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, నవంబర్ 6 : శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ రోజున పూర్తి స్థాయిలో పోలింగ్ జరిగేలా యువత తమవంతు బాధ్యత వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, డీఆర్డీవో శేషాద్రితో కలిసి అధికారులు, కళాశాల విద్యార్థులతో ఓటింగ్ శాతం పెంచడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్యాంపస్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తూ 18 సంవత్సరాలు నిండిన తోటి విద్యార్థులు, ఇంటి పరిసరాల్లోని ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. పోలింగ్ రోజున సెలవుదినంగా భావించకుండా బాధ్యతగా ఉండాలని, కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వచ్ఛందంగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞచేయించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులున్నారు.

## అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

చెన్నూర్ రూరల్, నవంబర్ 6: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ సబ్జెక్ట్ బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ కే శ్రీదేవి తెలిపారు. ఈ పోస్టుకు పీహెచ్‌డీ, నెట్, సెట్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్‌లో 55 శాతం మార్కులతో పాస్ అయి ఉండాలని తెలిపారు. బయోడేటాతో ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక్క సెట్ జిరాక్స్‌లతో ఈనెల 9న ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు. అదే రోజు త్రిసభ్య కమిటీ ద్వారా జరిగే ఇంటర్వ్యూ డెమో ద్వారా అభ్యర్థిని ఎంపిక చేయనున్నట్లు ప్రిన్స్‌పాల్ శ్రీదేవి తెలిపారు.

## ఇత్తడి రేకుపై యాదాద్రి చిత్రం



రఘుపతి తయారు చేసిన పటం

మందమర్రి, నవంబర్ 6 : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన స్వర్ణకారుడు బళ్లారి రఘుపతి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ నమూనాను తయారు చేసి అబ్బుర పరిచాడు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ ఆలయ నమూనాను కిలో ఇత్తడి రేకుపై తయారు చేశాడు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌పై తనకున్న అభిమానంతో శివుని రూపంలో కేసీఆర్ చిత్రపటాన్ని రూపొందించినట్లు తెలిపాడు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, లక్ష్మీనరసింహుడి ఆలయంతో పాటు సచివాలయాన్ని నిర్మించిన తీరును భావితరాలకు తెలిసేలా చిత్రపటం చుట్టూ అక్షరాలతో వివరించాడు. ఈ చిత్ర పటాన్ని మంగళవారం మందమర్రిలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌కు స్వయంగా అందిస్తానని తెలిపాడు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

● ఎంపీపీ మంత్రి బాపు



సభకు తరలిరావాలని ప్రజలను కోరుతున్న ఎంపీపీ మంత్రి బాపు

చెన్నూర్ రూరల్, నవంబర్ 6: చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆదేశాల మేరకు మందమర్రిలో నిర్వహించే సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మందమర్రిలో నిర్వహించే ఆశీర్వాద సభకు ప్రతి గ్రామానికీ బస్సులను ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ సభకు తరలిరావాలని కోరారు. కొమ్మెర గ్రామంలో ఎంపీపీ మంత్రి బాపు ప్రతి ఇంటికీ తిరుగుతూ ఆహ్వానించారు. సభకు వచ్చే వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విప్ బాల్క సుమన్ పలు సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆశీర్వాద సభను విజవంతం చేయాలని కోరారు.